


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 12 జూన్ 2025 | 12 పేజీలు

# సెలవులకు బై..బై.. చదువుకు సై..సై..

## - నేటి నుండి పాఠశాలలు పున: ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

వేసవిలో ఆట పాటలతో గడిపిన విద్యార్థిని , విద్యార్థులు ఈనెల 12 వ తేదీ నుండి పాఠశాలలు పున: ప్రారంభం అవుతుండడంతో సెలవులకు బై....బై... చెప్పి చదువుకు సై....సై... అంటున్నారు. 2025-2026 విద్యా సంవత్సరం జూన్ 12న యధావిధిగా ప్రారంభం కావడంతో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ ప్రైవేటు (మిగతా 2లో)




# మీ కుటుంబ సభ్యుడిగా ఉండి సేవ చేస్తా

## - కష్టాల్లో తోడుగా ఉన్న జీవన్ రెడ్డితో కలిసి ముందుకు సాగుతా

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అందరి ఆశీర్వాదం వలన మంత్రి పదవి దక్కిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా బుధవారం మంత్రి హెూదాలో జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేయగా కాంగ్రెస్ శ్రేణులు మంత్రికి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బైపాస్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాత బస్ స్టాండ్ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి, తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెంట రాగా టౌన్ హాల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం టౌన్ హాల్ లో మాజీ (మిగతా 2లో)



## రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం

# పూర్వ జన్మదిన సుకృతం



- ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడేలా ఆలయ అభివృద్ధి
- అభివృద్ధిలో నా స్వంత ఎజెండా అంటూ ఏమీ లేదు
- రాజకీయాలకు అతీతంగా ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో శంకర మఠం వెనుక భాగంలో వేములవాడ అనువంశిక అర్చక ట్రస్ట్, బ్రాహ్మణ నిత్యాన్న సత్రం వారి ఆధ్వర్యంలో అభినవ విద్యా తీర్థ సదనము నిర్మాణం కొరకు 10 లక్షలు మంజూరు చేస్తునట్లు ప్రభుత్వ విప్ (మిగతా 2లో)

## కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన

# ఈఈ నూనె శ్రీధర్ ఆస్తులపై ఏసీబీ దాడులు

## - ఇల్లు, ఆఫీస్‌లో సోదాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన మరో సీనియర్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులపై తెలంగాణ ఏసీబీ దాడులు చేపట్టింది. బుధవారంకాళేశ్వరం ప్రాజెక్టులో పలు చోట్ల పని చేసిన నూనె శ్రీధర్‌కు (మిగతా 2లో)






## కిలోమీటర్ల స్థిరీకరణతో

# పెరిగిన ఆర్టీసీ చార్జీలు

## - ప్రయాణికులపై భారం - ఎలాంటి ప్రకటనలు లేకుండా పెంపు

**సూర్య, హుజురాబాద్**

ఆర్టీసీ సంస్థ కిలోమీటర్ల స్థిరీకరణ పేరుతో ఈనెల తొమ్మిది నుండి చార్జీల సవరణ చేయడంతో కొన్ని రూట్లలో బస్సు చార్జీలు పెరిగాయి. బస్సు చార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ సంస్థ ఎలాంటి బహిరంగ ప్రకటన (మిగతా 2లో)




సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు

సూర్య

కనమేని చక్రధర్ రెడ్డి (ముస్తాబాద్)

కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్

# సెలవులకు బై..బై.. చదువుకు సై..సై..

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థలన్నీ తెరుచుకుంటున్నాయి. 2025 ఏప్రిల్ 24 న వేసవి సెలవుల కారణంగా మూతపడ్డ పాఠశాలలు నూతన విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభం అవుతుండడంతో విద్యాలయాలు పిల్లలతో కలకల లాడనున్నాయి. నూతన విద్యా సంవత్సరం మొదలు అయ్యే ముందే ప్రైవేటు పాఠశాలలు తమ ఉపాధ్యాయులతో ఇల్లిల్లు తిరుగుతూ పిల్లల సంఖ్య పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. ప్రభుత్వం సైతం నూతన విద్యా సంవత్సరం లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం కోసం జూన్ 6 నుండి 19వ తేదీ వరకు బడిబాట పేరుతో ప్రభుత్వ ఉపాధ్యాయులను తాము పని చేసే గ్రామాల్లో పర్యటించాలని షెడ్యూలు ఖరారు చేసింది. పదవ తరగతి పరీక్షా ఫలితాల వివరాలతో ప్రైవేటు పాఠశాలలు కరపత్రాలను ప్రచురించి పిల్లలకు పంచి పెడుతున్నారు. కొన్ని పాఠశాలలో తమ పాఠశాలలో చేర్పించాలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కూడా కరపత్రాలను ప్రింట్ చేయించి పంచి పెడుతున్నాయి. జిల్లాలో గత నాలుగు రోజులుగా విద్య వాహిని పేరుతో విద్య రథం గ్రామాల్లో తిరుగుతుంది. ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రచార నిర్వహిస్తున్నారు. మండల



విద్యాధికారులు మండలంలోని అన్ని ప్రాంతాలను తిరుగుతూ పర్యవేక్షణ చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను పాఠశాల వ్యాన్లలో ఊరూరు తిప్పుతూ అడ్మిషన్లు పెంచుకుంటున్నారు. కార్పొరేటు పాఠశాలలు మాత్రం కొంతమంది ఏజెంట్లను నియమించుకొని వారిద్వారా అడ్మిషన్లను సంపాదించుకుంటున్నారు.

– విద్యా సంవత్సరం వివరాలు

జూన్ 12 న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ పునః ప్రారంభం అవుతుండడంతో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై%శ్%ది. జూన్ 12 నుండి వచ్చే ఏడాది ఏప్రిల్ 23 వరకు పాఠశాల ఉంటుంది. ఈ విద్యా సంవత్సరం మొత్తం 230 రోజులు. ఎఫ్ ఏ .1 పరీక్షలు జూలై 31న, ఎఫ్ ఏ 2 పరీక్షలు సెప్టెంబర్ 30న, ఎస్ఏ ..1 పరీక్షలు అక్టోబర్ 24న, ఎఫ్ ఎ ..3 పరీక్షలు డిసెంబర్ 23న, ఎఫ్ ఏ ...4 పరీక్షలు ఫిబ్రవరి 28న, ఎస్. ఏ ..2 పరీక్షలు 2026 మార్చ్ 10 నుండి ప్రారంభమవుతాయని విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది.

– సెలవులు

నూతన విద్యా సంవత్సరంలో దసరా సెలవులు సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 వరకు, సంక్రాంతి సెలవులు 2026 జనవరి 11 నుండి జనవరి 15 వరకు ఇవ్వనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది.

హుజూరాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలలు మొత్తం 51 ఉన్నాయి. ఇందులో ఉన్నత పాఠశాలలు 13 కాగా ప్రాథమికోన్నత పాఠశాలలు 5 ప్రాథమిక పాఠశాలలు 29 ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది 2300 మంది గురుకుల పాఠశాలలో 1450 మంది విద్యార్థులు చదువుకున్నారు హుజూరాబాద్ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య 242 మంది ఉన్నట్లు విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు 12 ఉన్నాయి. మొత్తానికి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ఒకవైపు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు మరొకవైపు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాల బాట పట్టారు. ఇంటింటికి తిరుగుతూ పిల్లలను పాఠశాలలకు పంపియాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# మీ కుటుంబ సభ్యుడిగా ఉండి సేవ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి వందలాది మంది తరలివచ్చి, లక్ష్మణ్‌కుమార్ ను శాలువాలతో సన్మానించారు. కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ పనిలో నిజాయితీగా ఉండాలని, పార్టీ కోసం పనిచేయాలన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేసి, 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేపట్టడం లేదు అని మంత్రి ప్రశ్నించారు. మీ కుటుంబ సభ్యుడిగా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. కష్టాల్లో తోడుగా నిలిచిన జీవన్ రెడ్డి సహకారం తో ముందుకు సాగుతానని,జీవన్ రెడ్డి కి అండగా నిలుస్తామని అన్నారు. ధర్మపురి, జగిత్యాల, వేములవాడ, కోరుట్ల, చొప్పదండి నియోజక వర్గాల కార్యకర్తలు, నాయకుల సలహాలు తీసుకుంటూ, అందరి సమస్యలు పరిష్కరిస్తారని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ కుమార్ సమర్థవంతముగా పని చేశారని, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో సాంకేతిక కారణాలతో లక్ష్మణ్ కుమార్ ను ఓడించారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ క్రమ శిక్షణ గల కార్యకర్తగా అంచెలంచెలుగా ఎదిగిన లక్ష్మణ్ కుమార్ కార్యకర్తలకు ఆదర్శం అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు, ఆకుల లింగా రెడ్డి, కరం చాంద్, బండ శంకర్, షాకీర్, గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కల్లెపల్లి దుర్గయ్య, రమేష్ రావు,జలపతి రెడ్డి, మసర్తి రమేష్, చాంద్ పాషా, కొయ్యడ మహిపాల్, మ్యకల రమేష్, మన్సూర్, నిశాంత్ రెడ్డి, శైలేంద్ర రెడ్డి నేహాల్, భూక్యా సరళ, గోపి మాధవి,ధర రమేష్ బాబు, గోపి రాజిరెడ్డి, బీరం రాజేష్, నల్లా స్వామి రెడ్డి, బో గ సందీప్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన

# ఈఈ నూనె శ్రీధర్ ఆస్తులపై ఏసీబీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఆస్తులపై తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం (ACB దాడులు చేయడం ఆరంభించింది.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని 12 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్, సిద్దిపేట,కరీంనగర్ తో పాటు పలు చోట్ల ఈ దాడులుకొనసాగాయి. ప్రస్తుతం కరీంనగర్‌జిల్లా లక్ష్మీపూర్ అండర్ టన్నెల్, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం, రామగుండం సమీపంలోనిగోలివాడ పంప్ హౌజ్ లకు ఇంఛార్జిగా ఎస్ఈ హోదాలోపని చేస్తున్నట్టుగా తెలుస్తోంది. లక్ష్మీపూర్ అండర్ టన్నెల్‌నిర్మాణ సమయంలో ఈఈ






హోదాలో వ్యవహరించిననూనె శ్రీధర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన ఇంజనీర్లలో ఆయన ఒకరుగా పేరుంది.అయితే కరీంనగర్ లోని వర్క్ షాప్ సమీపంలోని ఓ అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న శ్రీధర్ ను బుధవారంవేకువ జామునే ఏసీబీ అధికారులకు సంబంధించిన స్పెషల్ టీమ్ వచ్చి అదుపులోకి తీసుకున్నట్టుగాతెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం పూర్వ జన్మదిన సుకృతం

(మొదటి పేజీ తరువాయి)

ఆది శ్రీనివాస్ తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరై, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న క్షేత్రంలో సామాజిక సేవలో బ్రాహ్మణుల కోసం ఒక వసతి గృహం ఏర్పాటు చేసుకోవడం సంతోషం అన్నారు. బ్రహ్మణ వసతి గృహ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. రాజన్న ఆలయనికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం అనేక మంది వివిధ కులాల వారీగా సత్రాలు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో నా స్వంత ఎజెండా అంటూ ఏమీలేదన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి 150 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. రాజన్న ఆలయ%శ్%లో పదివేల మంది వచ్చిన భోజనం చేసేలే శునాతన అన్నదాన సత్రం నిర్మాణం చేయడం జరుగుతుందని, ఆలయ అభివృద్ధి పై త్వరలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ వివరించడం జరుగుతుంద న్నారు. గతంలో రెండు సార్లు రాజన్న ఆలయ చైర్మన్ గా పని చేయడం, రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా నని, ఆలయంలో అడుగు పెట్టగానే ఒక ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడేలా ఆలయ అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి గట్టుగా రాజన్న ఆలయన్ని అభివృద్ధి చెసుకుందాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం గౌరవాధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నామాల లక్ష్మీరాజం, రామతీర్థపు రాజు, గడ్డం నర్సయ్య, రేగుల మల్లికార్జున్, డాక్టర్ మధు రాధాకిషన్, ఈశ్వర గారి నరహరిశర్మ, బుదంగారి మహేష్, పురాణం రాము, మామిడిపల్లి వెంకటేశం, గర్వకుర్తి వెంకటేశం, చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు, నమిలకొండ ఉమేష్, మధు రఘునందన్, బ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కిలోమీటర్ల స్థిరీకరణతో పెరిగిన ఆర్టీసీ చార్జీలు

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండానే దొడ్డి దారిన రేషనలైజేషన్ పేరిట చార్జీలు పెంచుతూ ప్రయాణికులపై భారాన్ని మోపింది. రేషనలైజేషన్తోపాటు టోల్ చార్జీలపై పది రూపాయలను అదనంగా పెంచింది. ఈ కారణంగా సోమవారం నుండి చార్జీలు పలు రూట్లలో పెరిగాయి. అకస్మాత్తుగా ఎలాంటి ప్రకటనలు లేకుండా కండక్టర్లు ఎక్కువ డబ్బులు అడుగుతుండడంతో ప్రయాణికులు వారితో వాగ్వాదానికి దిగుతున్నారు. డబ్బులు ఎందుకు ఎక్కువ ఇవ్వాలి ఆర్టీసీ బస్సు పాసుల చార్జీలు 20 శాతం పెంచినట్లు ప్రకటించింది కానీ మిగతా చార్జీలు పెంచినట్లు ఎక్కడ ప్రకటన రాలే కదా అని పలువురు కండక్టర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తూ టికెట్లు పెట్టి ప్రయాణించే పురుషులకు కిలోమీటర్ల స్థిరీకరణ పేరుతో అదనంగా చార్జీలు పెంచడం పట్ల పురుష ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ సంస్థ చెడి చప్పుడు లేకుండా చడి చప్పుడు లేకుండా ఏదో పేరుతో చార్జీలు పెంచి పురుష ప్రయాణికుల నుండి ఎక్కువ డబ్బులు తీసుకోవడం సరికాదని వారు అంటున్నారు. ఈ విధంగా ఆర్టీసీ చార్జీలు సవరిస్తున్నట్లు సంస్థ ఎందుకు బహిరంగంగా ప్రకటించడం లేదని దొంగ చాటుగా ప్రయాణికుల వద్ద డబ్బులు తీసుకోవడం ఏమిటని పలువురు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హుజూరాబాద్ నుండి హనుమకొండకు ఇంతకుముందు 50 రూపాయల టికెట్ ఉండగా ప్రస్తుతం 60 రూపాయలు అయ్యింది కరీంనగర్కు 60 రూపాయలు ఉండగా 70 రూపాయలు అయింది హైదరాబాదుకు వెళ్లే బస్సు కు 20 రూపాయలు పెరిగింది వరంగల్ కు మాత్రం అదే 60 రూపాయలు ఉంది. కాగా ఆర్టీసీ చార్జీల పెరుగుదల గురించి ఆర్టీసీ ఉద్యోగులను " సూర్య " సంప్రదించగా కిలోమీటర్ల స్థిరీకరణ చేశారని అందువల్ల కొన్ని ప్రాంతాలకు చార్జీలు పెరిగాయని కొన్ని ప్రాంతాలకు పెరగలేదని అన్ని రూట్లలో మాత్రం టోల్ ప్లాజా కు పది రూపాయల చొప్పున పెంచడం జరిగిందని అన్నారు.

# సిఐ ని సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ను బుధవారం పలువురు ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్



ఫోరం ఫర్ ఆర్టిఐ కాంపియిన్ తెలంగాణ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గూడూరి స్వామి రెడ్డి, తులసి లక్ష్మణమూర్తి, సంధ్యాల వెంకన్న, బత్తుల మనోజ్ కుమార్, కంకణాల జనార్ధన్ రెడ్డి, ఇప్పలపల్లి చంద్రశేఖర్, పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 12 జూన్ 2025 

కాళేశ్వరం తప్పిదంపై

# కేసీఆర్ కుటుంబం మూల్యం చెల్లించాల్సిందే

- కాళేశ్వరం ప్రాజెక్టుకు బాధ్యత కేసీఆర్ వహించాలి
- గతంలో తానే డిజైన్ చేసినట్లు చెప్పుకున్న కేసీఆర్, ఇప్పుడు టర్నింగ్ ఎందుకు తీసుకున్నది చెప్పాలి
- కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి

**సూర్య, ముస్తాబాద్**



కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసింది తానేనని అంతా తన గొప్పదనమేనని గొప్పలు చెప్పుకున్న మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు మాట మారుస్తున్నారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేణి చక్రధర్ రెడ్డి ఆరోపించారు. ముస్తాబాద్ లో విలేకరులతో బుధవారం చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అనే గుదిబండను తెలంగాణ ప్రజలపై మోపారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక్క ఎకరా కూడా గోదావరి నీరు పారకుండా లక్షలాది ఎకరాల్లో పంటలు పండ యని కల్వకుంట్ల కుటుంబం గొప్పలు చెప్తోందన్నారు.తన మేధస్సుతో ప్రాజెక్టును కట్టానని చెప్పుకున్నా కెసిఆర్ విచారణ కమిషన్ ముందు హాజరయ్యేందుకు ఎందుకు జంకుతున్నాడని ప్రశ్నించారు.తెలంగాణ ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై నిజాలు చెప్పాలని జరిగిన తప్పును ఒప్పుకోవాలని హితవు పలికారు. టిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక కుంభకోణాలు వెలుగు చూశాయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పేద లకు సన్న బియ్యం రైతులకు ఉచిత విద్యుత్తు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎంకే దక్కుతుందనా న్నారు.టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.భూభారతితో భూమి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులలో భూమి సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం నిమగ్నమై ఉందన్నారు.అనేక సంవత్సరాలుగా భూమి సమస్యలను టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రైతుల ఆగ్రహంతో ఆ ప్రభుత్వం కూలిపోయిందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు, వేణు, శ్రీకాంతు, అంజిరెడ్డి, పుట్ట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ధనార్జనే ధ్యేయంగా కార్పొరేట్ స్కూల్స్ ప్రతాపం చూపిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ అమ్ముతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.పాఠశాలలు ప్రారంభమవుతున్నాయంటే చాలు తల్లిదండ్రులు దడ మొదలవుతుంది.అడ్మిషన్ నుండి మొదలుకొని స్కూల్ బుక్స్,యూనిఫామ్,టై, బెల్టులు కొనాలంటే తడిసి మోపెడవుతుంది. కార్పొరేట్ స్కూల్ లలో మధ్యతరగతి,దిగువ తరగతి వాళ్ల పిల్లలకు, చదువు అందని ద్రాక్షే అవుతుంది.నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.శ్రీ చైతన్య స్కూల్లో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారంటూ ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు.నర్సరీ నుండి మొదలుకొని పదోతరగతి వరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాటు ఐఐటి ఫౌండేషన్ పేరిట వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఒకటవ తరగతి వారి నుండే 5000 రూపాయలు పుస్తకాల పేరిట వసూళ్లు చేస్తున్నారు. నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తు మా పరిధిలో ఇది ఉండదంటూ దాటేస్తున్నారు.ఏబీవీపీ నాయకులే స్వయంగా బుక్స్ అమ్ముతున్న స్టోర్‌ను అధికారులకు చూపించినప్పటికీ అధికారులు చూసి వెళ్లి పోయారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే ఎంఈఓ అధికారిని సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు.అధికారుల తీరును నిరసిస్తూ ఏబీవీపీ నాయకులు నిరసనకు దిగారు. ఆందోళన చేస్తున్న ఎబివిపి నాయకులను పోలీసులు బలవంతంగా స్టేషన్‌కు తరలించారు.

## పెంచిన చార్జీలను తగ్గించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



పెంచిన ఆర్టీసీ బస్సు పాస్‌ల చార్జీలను వెంటనే తగ్గించాలని డిపో ఎదుట ధర్నాకు దిగారు సిరిసిల్ల బిఆర్ఎస్ విద్యార్థి నాయకులు.విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జీలను పెంచి పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని దీనిని నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు డిపో ఎదుట ధర్నాకు దిగారు ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడు తూ ఉన్న బస్ పాస్ చార్జీలపై 20% అదనంగా పెంచి దోచుకోవాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తల్లులకు ఉచితమని పిల్లల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడమేమిటని ప్రశ్నించారు. పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేకుంటే కేసీఆర్,కేటీఆర్ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బస్సు పాసులను పెంచి పేద విద్యా ర్థులకు చదువులు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి విద్యార్థులు దొరికారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే పెంచిన బస్సు పాసుల చార్జీలను తగ్గించాలని రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, వద్దూరి సాయి కుమార్, అనిల్ గౌడ్, కాసాల శ్రీని వాస్,ఎండి అజ్జు, ఎస్.కె అష్రోఫ్, కృష్ణ, అర్జున్, నరేష్ పాల్గొన్నారు.

## కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, వేములవాడ**



గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్‌లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరా లకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యే క శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారి అఫ్జల్ బేగం,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మ రక్షణకు దోహదం

- వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్
- ఒకినవా కరాటే స్కూల్ ఆధ్వర్యంలో బెల్ట్ ల గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం

**సూర్య, వేములవాడ**



కరాటే ఆత్మ రక్షణకు ఎంతో దోహదపడుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ స్థానిక మహాదేవ్ ఫంక్షన్ హాల్‌లో ఒకినవా సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, పలు రకాల బెల్ట్స్ సాధించారు. ఈ కార్యక్రమానికి టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కరాటేకి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ మన్నాన్‌ను అభినందించారు.కాంగ్రెస్ నాయకుడు మైలారం రాము మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడ కోటాలో రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే కోచ్‌లు లోలోపు రాజు, కనికరపు రాజశేఖర్, అనుగుల వర్షిత్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసె సూర్య జయచంద్ర పాల్గొన్నారు.

## పేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- గంభీరావుపేటలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్

**సూర్య, గంభీరావుపేట**



ఇల్లు లేని ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మంజూరైనా ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి పనిచేస్తుందని కొనియాడారు. ఇంకా ఎవరైనా ఇల్లు లేని నిరుపేదలు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్,ఈవో లక్ష్మణ్, నాయకులు వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, జంగం రాజు, బంగ్లా రాజు, ఎగదండి మహేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ మాట... అంగన్ వాడి బాట....

- ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంతోషిణి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని 3 వ అంగన్ వాడి కేంద్రాల టీచర్ల తల్లులు పిల్లలతో కలిసి బుధవారం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంతోషిణి వీర్నపల్లి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి ర్యాలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ బుధవారం 11 నుండి 17వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. 2 సంవత్సరాలు దాటిన పిల్లల పేర్లను ఇంటింటికి తిరిగి నమోదు చేసుకుం టామన్నారు. గర్భిణీలు బాలింతలు చంటి పిల్లలకు అంగన్ వాడి కేంద్రం ద్వారా అందే సేవల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఆయాలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

గురువారం 12 జూన్ 2025 4


### వినియోగదారుల సమస్యల పరిష్కారానికి

# సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు...

**సూర్య మెట్‌పల్లి**

అపరిష్కృతంగా మిగిలిపోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో అధికారులు, వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, ఉపేక్షిస్తే, అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుంటాయని హెచ్చరించారు. వినియోగదా రుల పట్ల జవాబుదారీతనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని, ఇంజనీర్లు, సిబ్బంది చరవాణి





నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు. రైతులు, వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోకల్ కోర్టులో ఒక్క పిర్యాదు కూడా నమోదు కాలేదని, భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టుల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్, జగిత్యాల ఎస్ఈ షాలియా నాయక్, మెట్‌పల్లి డిఈ గంగారాం,ఏడీఈలు మనోహర్, రఘుపతి, ఏఈలు రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్, మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మూడు సెక్షన్ల వినియోగదారులు, రైతులు హాజరయ్యారు.

## టిబి వ్యాది నిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ భత్యం

**- జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



టిబి వ్యాది నిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ భత్యం అంద జేస్తామని జిల్లా వైద్యాధికారి డా.ప్రమోద్ కుమార్ అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో బుధవారం సమీకృత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ టీబీ అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్సరెలు కూడా నిర్వహించి పలితాలు వెంటనే తెలుపుతున్నాము అని చెప్పారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు పొగ తాగే వారు, ఆల్కహాల్ సేవించేవారు, పొగాకు తినేవారు, డయాబెటిస్ ఉన్నవారు పూర్వం టీబీ మందులు వాడినవారు వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వబడుతుంది తెలిపారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 201 మందినీ పరీక్షించి 69 రక్త నమూనాలను శాంపిల్స్ సేకరించి టీ-హబుకు పంపించామన్నారు. 52 మందికి హెచ్ఐవి పరీక్షలు చేయడం జరిగింది. అలాగే క్షయ అనుమానితులు 20 మందికి శాంపిల్స్ సేకరించి సి బీ నాట్ జగిత్యాలకు పంపించామని తెలిపారు రోజుల కార్యాచరణలో జిల్లాలోని అన్ని సబ్ సెంటర్స్ కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్, సూపర్వైజర్ శోభారాణి, ఏఎన్ఎం,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు. పాల్గొన్నారు.

## వరి పంటకు రసాయనిక ఎరువులు వాడితే ఎన్నో సమస్యలు

**- జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వరి పంటకు రసాయనిక ఎరువులు వాడితే ఎన్నో సమస్యలు ఉత్పన్నం అవుతాయని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో మన వరి పొలాలలో 20:20:0:13 రసాయనిక ఎరువును పదే పదే ఉపయోగించటం వలన సల్ఫైడ్ ఇంజూరీ లాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ఇంజూరీ వల్ల వేర్లు నల్లబడటం, మొక్క పెరుగుదల ఆగిపోవడం, దిగుబడి తగ్గడం వంటి ప్రభావాలు కనబడుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులకి పరిష్కారంగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వాడకాన్ని అదుగు మందుగా అలవాటు చేసుకోవాలి అని సూచించారు.ఇందులో ఫాస్ఫరస్, గంధకం లభ్యమవుతాయి, ఇవి మొక్కల పోషణకు ఉపయోగపడతాయి, కానీ సల్ఫైడ్ ఆక్రమణను కలిగించవు



అని వివరించారు. అసిడిక్ నేలలకూ అనుకూలం, నేలలో ఆమ్లత తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. లాంగ్ టెర్మ్ సొల్యూషన్ నేల ఆరోగ్యానికి పంట సామర్థ్యానికి దీర్ఘకాల ఫలితాలు ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు మట్టికి టెస్టింగ్ చేయించండి. మీరు వాడే ఎరువుల మోతాదు, సమయాన్ని వ్యవసాయ శాఖ లేదా వ్యవసాయ విశ్వవిద్యాలయాల సూచనల మేరకు ఆచరణలో పెట్టండి అన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు మొదటిసారి రాగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మొక్కను అందజేసి, గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. జగిత్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తాం అన్నారు. జనాభాకి తగినట్టు చట్ట సభల్లో హక్కు ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అండతో చిన్న కార్యకర్త స్తాయి నుండి మంత్రిగా ఎదగడం కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశంతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీ కులగణన నిర్వహించారు. దేశంలో



ఎక్కడాలేని విదంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాల కల్పన, జగిత్యాల నియోజకవర్గానికి రోల్లవాగు, మెడికల్ కాలేజీ,ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా సహకారం ఉంటుంది అన్నారు. కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ బడిబాట కార్యక్రమం...


**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని అంగన్వాడి ఆరవ సెంటర్ అంగన్వాడి టీచర్ మాదాస్తు పద్మ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వార్డులో బడిబాట ర్యాలీ చేసి చిన్నారులను అంగన్వాడి బడికి పంపించాలని కోరారు. అనం తరం అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ వండి బాలింతలకు, గర్భిణీలకు, విద్యార్థులకు వడ్డించారు.

## మంత్రి అడ్లూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పాషా

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ. ప్రజల కొరకు అహర్నిశలు పనిచేస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంత్రి పదవి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, జగిత్యాల జిల్లాకు మంత్రి పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

## జగిత్యాల రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్‌గా దామెర సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఎస్పీ రూరల్ సిఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ

**సూర్య,రాయికల్**



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకము లబ్ధిదారులకు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాయికల్ పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో విశ్వకర్మ లబ్ధిదారులకు బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిదని అన్నారు.విశ్వకర్మ యోజన పథకం ద్వారా రాయికల్ పట్టణ లో సుమారు 600 మందికిపైగా కిట్లు పంపిణీ చేయడం జరిగిందిఅన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఉచితంగా టూల్ కిట్లు ఇచ్చినందున ప్రధానమంత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బన్న సంజీవ్,కదర్ల శ్రీనివాస్,అసరి మల్లేష్ యాదవ్, పటేల్ రాము, తోకల శంకర్, బూత్ అధ్యక్షులు అందె శంకర్, పోస్ట్ మాస్టర్ రాజు, మధు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య

## - ప్రభుత్వ బడిలో చేర్పించాలి - మండల విద్యాధికారి సురేంద్ర కుమార్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రభుత్వ బడిలో పిల్లలకు నాణ్యమైన విద్య బోధిస్తారని, ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ అన్నారు. పెద్దపల్లి మండలంలో లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ బచ్పన్ పాఠశాల, లిటిల్ కక్ర్విన్స్ అను పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఎలాంటి గుర్తింపు లేదని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 9 ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు అన్ని వసతులతో కలవు కావున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే ఆ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతి ఉన్నది లేనిది సరిచూసుకోగలరని, ఫీజు వివరాలు తెలుసుకోవాలని అన్నారు. అనుమతులు లేని



పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించరాదని సూచించారు.

**- ఒక రోజు శిక్షణ కార్యక్రమం...**

పెద్దపల్లి మండలం బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో పిఎస్ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మధ్యాహ్నం భోజనం కార్మికులకు, స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో రీఓపెనింగ్ అవుతున్న సందర్భంలో మధ్యాహ్న భోజనం సంబంధించి వంట సామాగ్రిని, స్కూలు పరిసరాల పరిశుభ్రతను గూర్చి ఎఫ్ ఎల్ ఎన్ గూర్చి ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభించిన సందర్భంగా పాఠశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎమ్స్ హనుమంతు, పురుషోత్తం, సురేంద్ర కుమార్, దశరథం ఆర్పీలు ప్రవీణ్, అనిల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులు స్కావెంజర్స్, సీఆర్పీలు పాల్గొన్నారు.

# యూరియా వాడకం తగ్గించాలి

## - వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పంట పొలాల్లో రైతులు యూరియా వాడకం తగ్గించాలనీ కూనారం వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది అన్నారు. మండలంలోని హనుమంతుని పేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం కూనారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ సిద్ది ఆధ్వర్యంలో నిర్వహించారు. సమతుల ఎరువులు పురుగు మందుల వాడకంపై అవగాహన కల్పించారు. ఉద్యానవనాధికారి మహేష్ మాట్లాడుతూ రైతులందరూ పండ్ల తోటలు, పూల మొక్కల పెంపకంపై, దృష్టి సారించాలని తెలిపారు. ఉద్యానవన సాగుకు అవసరమైన పరికరాలు బిందు సేద్యం సబ్సిడీలు ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి అలివేణి మాట్లాడుతూ తప్పకుండా రైతులు పంట నమోదు, రైతు గుర్తింపు కార్డు కోసం రిజిస్ట్రీ చేయించుకోగలరని తెలిపారు. మంచి విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి మరియు రసాయనిక ఎరువుల, పురుగు మందులు వాడకం పై విపులంగా రైతులకు వివరించారు. టీఎస్ సీడ్స్ డిఎం శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్ సీడ్స్ ద్వారా విత్తనాల పంపిణీ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## - ఎంపీడీఓ పూర్ణచందర్ రావు - ఉచిత దుస్తులు పంపిణీ చేసిన ఎంపీడీఓ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీఓ పూర్ణచందర్ రావు కోరారు. బుధవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని వాటిని అందంగా, ఆకర్షణయంగా తయారుచేసి, అద్భుతమైన విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విశేష బోధనానుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి, ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంపీడీఓ కోరారు. అనంతరం ఆయన ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. ఉచిత దుస్తులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి లేదా ఎంఈఓ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నరెడ్ల సునీత, కోటేశ్వరరావు, బండి ప్రభాకర్, డిఆర్పీలు, ఎమ్మార్పీలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, పలువురు పాల్గొన్నారు. -

# సుల్తానాబాద్ ఫీల్డ్ చైర్మన్‌గా పల్లేర్ల రవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా సుల్తానాబాద్ ఫీల్డ్ చైర్మన్ గా రెవరెండ్ పల్లేర్ల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామం కరుణనిలయం కేంద్రంలో ఎన్నికల అధికారి అంకరి కుమార్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైస్ చైర్మన్‌గా మారపల్లి శామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా దాసరి విన్సెంట్ కుమార్, సహాయ కార్యదర్శిగా వల్లూరి కరుణాకర్, కోశాధికారిగా మ్యాదరి చంద్రమౌళి, కార్యనిర్వహణ కమిటీ సభ్యులుగా అమ్మ శ్రీనివాస్, అంబటి చంద్రమౌళి లు ఎన్నికయ్యారు. సుల్తానాబాద్ ఫీల్డ్ ముఖ్య సలహాదారులుగా రెవరెండ్ జి జె ఐజక్, రెవరెండ్ వల్లూరి రత్నం, కాల్వ ధనుంజయ రెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కుమార్ మాట్లాడుతూ ఇండియా మిషన్ లో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మెయిన్ కమిటీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఫీల్డ్ పాస్టర్స్ 36 మంది పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

## - న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, జడ్జీ కె. స్వప్నా రాణి

**సూర్య-పెద్దపల్లి రూరల్**





ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, జడ్జీ కె.స్వప్నా రాణి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో బుధవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. క్షణికావేశంలో తప్పులు జరగకుండా చూసుకోవాలని, రాజీతో కేసుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు అందించే సేవలను, న్యాయసలహాలు పొందాల్సిన తీరుపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి

## - కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సమాజంలో జర్నలిస్టులు చేస్తున్న సేవలకు వెల కట్టలేమని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాల్ పెన్ డే సందర్భంగా జర్నలిస్టులకు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని, జర్నలిజంలో రాణించడం సామాన్య విషయం కాదన్నారు. నిత్యం ఉదయాన్నే సమాజంలో జరుగుతున్న సంఘటనలను సేకరించి సాయంత్రం కాగానే తమ కార్యాలయాలకు పంపి ఉదయాన్నే తమ పేపర్లో ముద్రించిన వార్తలను చూసి సంతోషపడే వృత్తి జర్నలిజం అన్నారు. సమాజంలో నాలుగో స్తంభంగా పిలవబడే జర్నలిజం వృత్తి ఎంతో మహోన్నతమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి గర్రెపల్లి శంకర్,ఆర్.ఐ.ఆరీఫ్, జర్నలిస్టులు రావి కోటేశ్వర్ లింగం,సొన్నాయి టెంకం చంద్రమౌళి,బాలే శివప్రసాద్,వీరగోని రమేష్,అనుముల అనంతరెడ్డి,మెట్టు మధుకర్ పాల్గొన్నారు.

# శ్రీ రంగనాధస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామంలో శ్రీ భూగోదా సమేత శ్రీ రంగ నాధస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో ఆలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావును వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నుగిళ్ళ మల్లయ్య,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,గుర్రాల రాజు, వీరేశం,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి అవార్డు అందుకున్న నల్లవెల్లి శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందుకున్నారు. నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ ప్రధానకార్యదర్శిగా ఉంటూ అధ్యక్షుడైన సాన రామకృష్ణారెడ్డితో కలిసి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొని మంచి గుర్తింపు పొందారు. స్ఫూర్తి అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి,దేవీ లక్ష్మీనరసయ్య, సాన రామకృష్ణారెడ్డి,కట్కూరే శంకర్,కే.చంద్రశేఖర్ రెడ్డి,జబ్బార్ ఖాన్ పాల్గొన్నారు.

# ఘనంగా సర్వేశ్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**సూర్య-గోదావరిఖని**




రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పాతిక సంవత్సరాల క్రితం ఒక డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ పురుడు పోసుకుని ఎంతోమంది కళామతల్లి ముద్దుబిడ్డలను తయారుచేసిన డ్యాన్స్ మాస్టర్ రామిండ్ల సర్వేశ్ నిర్వహణలోని సర్వేశ్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ 25 వసంతాలను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి పట్టణంలోని ఆర్.కె.గార్డెన్స్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అప్ కమింగ్ హీరో టోనీ కిక్, యూట్యూబ్ స్టార్ వర్షిణి వరుమణి, ఇతర అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన పిల్లలు ప్రదర్శించిన నృత్యాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎస్వీఆర్, గౌరేష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పోటీతత్వాన్ని ఎదుర్కొని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సర్వేష్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ నిలబడటం గొప్ప విషయం అని అన్నారు. 25 సంవత్సరాలుగా దాదాపు 10 వేల మంది పిల్లలకు డ్యాన్స్ లో మెళుకువలను నేర్పిస్తూ ఎంతో మందిని జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా డ్యాన్సర్ లను నుతయారు చేసిన సర్వేశ్ మాస్టర్ అభినందనీయుడని కొనియాడారు. ఇప్పుడు పుట్టగానే పిల్లలు మొబైల్ వైపు చూస్తున్న ఈ కాలంలో పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను మొబైల్ నుండి డ్యాన్స్, స్పోర్ట్స్ రంగంవైపుగా నడిపించే ప్రయత్నం చేయాలని కోరారు. సర్వేష్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో 5 సంవత్సరాల పిల్లల నుండి 60 సంవత్సరాల వారు కూడా డ్యాన్స్ ను నేర్చుకోవడం అంటే డ్యాన్స్ కారణంగా మనలో ఫిట్‌నెస్ కూడా పెరుగుతుందని తెలిపారు. సర్వేష్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ డ్యాన్స్ మాస్టర్ రామిండ్ల సర్వేశ్ మాట్లాడుతూ తాను 25 సంవత్సరాలుగా డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ నడపడంలో ముందుగా తనకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు, తాను ఇన్‌స్టిట్యూట్ ను సక్రమంగా నడపడంలో తనకు వెన్నుదన్నుగా నిలిచిన శ్రేయోభిలాషులకు, తన గురువు పిఎస్ అమరేందర్‌కు ధన్యవాదాలు చెపుతున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ రాష్ట్ర నాయకులు సిహెచ్.ఉపేందర్, గోదావరిఖని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, కాల్వ లింగస్వామి, పిఎస్. అమరేందర్, దయానంద్ గాంధీ, దామెర శంకర్, చంద్రపాల్, మంథని సంపత్, గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, సంకె రాజేష్, సర్వేశ్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ జూనియర్ డ్యాన్స్ మాస్టర్‌లు ప్రిన్సి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని సన్మానించిన గుండారం ఉపాధ్యాయులు

**సూర్య తిమ్మాపూర్**



తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థి బోడపట్ల రజిత ఏఈ ఉద్యోగం సాధించి ఎల్ఎండిలోని సూపరిండెంట్ ఆఫీసులో ఏఈగా విధులు నిర్వహించడం తమకు ఆనందంగా ఉందని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హస్మండ్ల భాస్కర్ అన్నారు. బుధవారం ఎల్ఎండిలోని సూపరిండెంట్ ఆఫీసులో తోటి ఉపాధ్యాయులు పొన్నం వనిత పాము చంద్రశేఖర్ తో కలిసి భాస్కర్ రజితను శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం హస్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం మారుమూల ప్రాంతమైన నిరుపేద కుటుంబంలో పుట్టి గుండారం ఉన్నత పాఠశాలలో చదివి ఏఈ ఉద్యోగం సాధించి మిగతా విద్యార్థులకు రజిత ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అదృష్టంతో ఉద్యోగం రాదని కష్టపడితేనే ఉద్యోగాలు సాధిస్తామని అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో ఏఈ ఉద్యోగం సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు బోడపట్ల మల్లవ్వ మొండయ్య విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన గ్రామానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. గుండారం ప్రభుత్వ పాఠశాలలో చదివి వివిధ శాఖలలో ఉద్యోగం సాధించిన 11మంది విద్యార్థులను గతంలో సన్మానించామని అన్నారు. విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని రజితకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం వనిత, పాము చంద్రశేఖర్, డిఈ జ్యోతిశ్రీ, ఏఈఈ సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువచ్చి ప్రైవేట్ విద్యా సంస్థల్లో మార్పులు తీసుకురావాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేయాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా నిబంధనలకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం వీటిపై చర్యల దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## సర్కార్ బడిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**సూర్య, చొప్పదండి**



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని వెదురుగట్ట ప్రభుత్వ పాఠశాల హెచ్ ఎం. దామెర అశోక్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం వెదురుగట్ట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సర్కార్ బడిలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు అందిస్తున్నామని తెలిపారు.కొందరు ప్రవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లి, తండ్రులను కలిసి మా పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరారు.వారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు సమ్మతించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డితో పాటు ఎస్జీటీ చిల్ల మహేష్ పాల్గొన్నారు.

## డివిజన్లు పునర్విభజన సవరించాలని కమిషనర్‌కు వినతి

**సూర్య కరీంనగర్ టౌన్**



బుధవారం రోజున కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ల పునర్విభజన చేపడుతున్న కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్‌కి డివిజన్ల పునర్విభజన సవరించాలని రేకుర్తి పరిధిలోని 18, 19 డివిజన్లను ఇంటి నెంబర్ల ఆధారంగా, ఓటర్ల సంఖ్య మరియు రహదారుల విస్తీర్ణ ఆధారంతో డివిజన్లను పునర్విభజన చేయాలని వినతిపత్రం ద్వారా సూచించడం జరిగింది. రేకుర్తిలో ఉన్న కాలనీలన్నిట్లలో సమ న్యాయంగా డివిజన్లుగా పునర్విభజించాలని ఏ రాజకీయ పార్టీలకు అనుగుణంగా చేయవద్దని కోరుతూ పారదర్శకంగా పునర్విభజన చేయాలని వినతి పత్రం ఇచ్చినాము.ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి,దుర్గం శేఖర్,సుబ్బులు వినతి పత్రం ఇచ్చినారు.

## అడ్రియాల మేనేజర్‌గా సునీల్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల ప్రాజెక్ట్ మేనేజర్‌గా సునీల్ బుధవారం విధులలో చేరారు. ఆయన ఇక్కడ అడిషనల్ మేనేజర్‌గా పని చేస్తున్న క్రమంలో పదోన్నతి లభించింది. ఈ క్రమంలో ఇక్కడే ప్రాజెక్ట్ మేనేజర్‌గా నియమించారు.

## హైవే వెంట ఉన్న పొదల తొలగింపు

**సూర్య పాలకుర్తి**



రాజీవ్ రహదారికి ఇరువైపులా ఉన్న భారీ వృక్షాల కొమ్మలు ముళ్ళ పొదలను టోల్గేట్ హెచ్ కె ఆర్ యాజమాన్యం బుధవారం తొలగింపు చేపట్టింది. వర్షాకాలం కావడంతో రోడ్డుకిరువైపులా వృక్షాల కొమ్మలు రాకపోకలకు అడ్డంగా ఉండటాన్ని గమనించి పొదల తొలగింపును చేపట్టినట్టు టోల్గేట్ యాజమాన్యం ప్రతినిధి రామకృష్ణ పేర్కొన్నారు. గతంలో ఇరుకుగా ఉన్న రోడ్లు ప్రస్తుతం తొలగింపు చేపట్టడంతో విశాలంగా కనబడుతున్నాయి, రాకపోకలకు అనువుగా మారింది.

## శ్రీను బాబుకు సన్మానం చేసిన మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**సూర్య ముత్తారం**



శ్రీను బాబుకు సన్మానం చేసిన ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన దుద్దిల్ల శ్రీను బాబును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి, మొక్కను బహుమతిగా అందజేసిన ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి.

## నేటి నుండి మండలంలో మోగనున్న బడి గంటలు

**సూర్య పాలకుర్తి.**

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు గురువారం నుండి పునః ప్రారంభం కానున్నాయి. మండలంలోని 31 ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం నుండి మళ్లీ బడి గంటలు మోగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్ సమావేశాలను నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ ప్రముఖులను ఇతరులను ఆహ్వానించడం జరిగిందని ఎంఈఓ విమల పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభం ఆయన మొదటి రోజే విద్యార్థులకు స్కూలు యూనిఫార్మ్ పాఠ్యపుస్తకాలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు. నాణ్యమైన భోజనంతోపాటు చక్కటి విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అందరు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. 1500 మంది విద్యార్థులకు గురువారం స్కూల్ యూనిఫామ్ అందించనున్నట్లు వివరించారు.

## ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**




జిల్లా కేంద్రంలో బాలికల కళాశాల హాస్టల్ మంజూరై 3 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రారంభించడంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా పెద్దపల్లి సుల్తానాబాద్ కేంద్రాలుగా ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్లను సాధించుకోవడం జరిగింది. అయినప్పటికీ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇప్పటికీ కూడా ఎందుకు ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ను ఏర్పాటు చేయలేకపోతున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థినిలు నలుమూల ప్రాంతాల నుండి దూర ప్రాంతాల నుండి ప్రయాణించి వచ్చి అనేకమైనటువంటి ఇబ్బందులతో జిల్లా కేంద్రంలో చదువుకుంటున్న పరిస్థితి నెలకొంది. విద్యార్థినిల సమస్య అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎవరికి కూడా కనబడటం లేదా అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తమ్మన వేణి అభిరామ్ నాయకులు సాయి జనార్దన్, శివ, నాగచైతన్య, దిలీప్, రోషన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి

# అంగన్వాడీలో చేర్పించండి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కారానా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లి దండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని



అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్‌కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి?

**సూర్య, హుజురాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన ప్రభుత్వం వాటిని కంప్యూటరీకరణ చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ దరఖాస్తులు ఎక్కడున్నాయని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు.బుధవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాట నమ్మి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ప్రభుత్వ కార్యాలయాల్లో, మున్సిపాలిటీలలో కంప్యూటరీకరణ జరగని కారణంగా కొత్త రేషన్ కార్డులు వాటిలో మార్పులు, చేర్పులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల విలువైన సమయం దైవంతో సమానమని, అలాంటిది ప్రభుత్వం ప్రజా సమయాన్ని వృధా చేసిందని అన్నారు. అలాంటప్పుడు ప్రజాపాలన దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి తప్ప ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఎటు పనికి రాకుండా పోయాయని, ప్రభుత్వం వెంటనే ఆ దరఖాస్తుదారుల దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్**



జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పోస్టర్ ను కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా కలెక్టరేట్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కే.ప్రసాద్, సహాయ కార్మిక కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఏ.ఎల్.ఓ చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు.

## కనుల పండువగా పల్లకి, ఉయ్యాల సేవ సహస్ర దీపారాధన

**సూర్య కరీంనగర్**



ఏరువాక (జ్యేష్ఠ) పౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో దుర్గాభవానీ అమ్మవారికి ఆలయ ధర్మాధికారి,వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు.. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్, వేములవాడ ద్రోణాచారి తోపాటు భక్తులు పాల్గోన్నారు.

## అంగన్ వాడిలను ఆదరించాలి

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వం నిరుపేద బాల, బాలికల కోసం ఏర్పాటు చేసిన అంగన్ వాడిలను ప్రజలు తమ పిల్లలను పంపించడం ద్వారా ఆదరించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, సిడిపిఓ సుగుణలు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వివేకానంద నగర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు మంచి పోషకాహారం అంగన్ వాడిలలో లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ లేబర్ రహిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మ, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రమేష్, అంగన్ వాడి టీచర్లు జ్యోతి రాణి, ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన తయారిలో శుభ్రతను పాటించాలి

**సూర్య, వీణవంక**



మధ్యాహ్న భోజన తయారిలో శుభ్రతను పాటించాలని మండల విద్యాధికారి ఎస్. శోభారాణి తెలిపారు. బుధవారం వీణవంక మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన వర్కర్లకు, స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్. శోభారాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసేటప్పుడు సుచి శుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పాఠ శాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల నుండి రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, స్కావెంజర్లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్‌ను తిరిగి బాధితులకు అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు

**సూర్య కరీంనగర్**



హుస్నాబాద్ గ్రామానికి చెందిన పెండోత లక్ష్మి అను వ్యక్తి ఫిబ్రవరి 8 తేదీనా భగత్ నగర్‌కి చెందిన వంశీ కృష్ణ అను వ్యక్తి మే 14 తేదీనా కొత్తపల్లికి చెందిన కనకం దామోదర్ మార్చి 4వ తేదీన ఫోన్ పోగొట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తులు ఇవ్వగా, రూరల్ సీఐ ఆదేశాల మేరకు తమ పోలీసు సిబ్బంది అట్టి ఫోన్లు CEIR టెక్నాలజీ ద్వారా ఆముదాలపల్లె, పెద్దపల్లి, వీర్లపాడు గ్రామాల్లోలో ఉన్నవి అని కనుక్కొని,రికవరీ చేశారు. బుధవారం రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్లను సంబంధిత యజమానులకు అప్పగించారు. ఇట్టి ఫోన్లను ట్రేస్ చేయ



డంలో విశేషంగా కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సీఐ అభినందించినారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి ISO సర్టిఫికెట్ల ప్రధానం

**సూర్య కరీంనగర్ టౌన్**



రేకుర్తి కంటి ఆసుపత్రికి HYM ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ISO సర్టిఫికెట్లు ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తికి ప్రధానం చేశారు. ఎక్కువ సంఖ్యలో కంటి ఆపరేషన్లు చేస్తున్నందుకు గాను ISO 9001:2015, ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ అనుసరిస్తున్నందుకు ISO 50001:2018, పర్యావరణ పరిరక్షణకు గాను ISO 14001:2015లను సంస్థ అధినేత శివయ్య ప్రధానం చేశారు. ఆసుపత్రి నిర్వహణ, శుభ్రతను చూసి అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్ కోల అన్నారెడ్డి, ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గోన్నారు.

## విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యంగా బడి బాట

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

**సూర్య, చొప్పదండి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మే 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలపై కరపత్రాన్ని ముద్రించి నిర్వహిస్తున్న బడిబాట ప్రచార ర్యాలీ కార్యక్రమాన్ని అర్నకొండ గ్రామంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మండల శాఖ అధ్యక్షులు ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన, గుణాత్మక బోధన అందించబడుతుందన్నారు. ఐఎఫ్‌పి ద్వారా డిజిటల్ బోధన,చదువులో వెనుకబడిన విద్యార్థులకు సులువుగా నేర్చుకునేందుకు ఏఐ ఆధారిత బోధన సైతం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.విద్యార్థుల్లో పరిశోధనాత్మక తృష్ణ పెంచి యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో అటల్ టింకరింగ్ ల్యాబులు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు.విజ్ఞాన భాండాగారాలైన లైబ్రరీ పుస్తకాలకు,గెలుపును స్వీకరించి-ఓటములను అధిగమించేందుకు ఉపయోగపడే ఆటలకు ప్రత్యేక గ్రాంట్లును ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయన్నారు. వీటితోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత యూనిఫామ్ లు,ఉచిత పౌష్టిక మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని,ట్యూషన్ ఫీజు భారాన్ని తగ్గించేందుకై ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని,అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులు కోరారు.

## చెల్పూర్‌లో విద్యా వాహిని విద్యా రథం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్, శాలపల్లి-ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం విద్యా వాహిని విద్యారథం పర్యటించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఉచితమైనవని వారు



అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, సిఆర్పి సుధామన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతే తప్ప.. పట్టింపు లేదా.

### - ప్రజలకు ప్రాణ సంకటంగా మారిన రహదారి వంతెన
### - తరచూ ప్రమాదాలు జరుగుతున్న, పట్టించుకోని అధికారులు
### - తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తుల వినతి

**సూర్య,రాయికల్3**

నిత్యం ప్రజల రాకపోకలతో,తరచూ రద్దీగా వాహన చోదకులతో కళకళలాడే రహదారి,గత వర్ష కాలం భారీ వర్షాలకు దెబ్బతిని ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.తరచు వాహన ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.వివరాల్లోకి వెళ్ళితే రాయికల్ మండలం లోని మూట పల్లి గ్రామ శివారులో గల రహదారి వంతెన ప్రమాదాలకు నెలవుగా మారి,మృత్యువు దారిగా మారుతున్నదని గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం రాయికల్ మండలం తో పాటు జగిత్యాల,కోరుట్ల,మేడిపల్లి, సారంగాపూర్,మల్లాపూర్,ఖానాపూర్ మండలాల ప్రజలు ఇదే రహదారి వెంబడి రాకపోకలు కొనసాగిస్తారు.కాగా గత వర్షాకాలంలో భారీ వర్షాలకు రహదారి వంతెన మొత్తం



కొట్టుకుపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగజేసింది.కాగా తాజా మాజీ గ్రామ సర్పంచ్ బెక్కమ్ తిరుపతి,పాలకవర్గ సభ్యులు ఇట్టి సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చాలీచాలని నిధులతో నామమాత్ర మట్టి రోడ్డు వేసి ప్రయాణానికి అనువుగా చేశారు. కానీ ఇట్టి రహదారి వంతెన పూర్తిగా రక్షణ లేకుండా ఉండడంతో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇటీవల వారం రోజుల వ్యవధి లోనే రెండు వాహన ప్రమాదాలు జరిగాయి. కానీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. ఓ పక్క రహదారి మూలమలుపు ఉండగా మరోపక్క ఎలాంటి రక్షణ గోడలు లేకపోవడం,సరైన వంతెన నిర్మాణం లేకపోవడంతో తరచూ వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇట్టి సమస్యపై ఉన్నతాధికారులకు, పాలకులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఇట్టి రహదారి వంతెన త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టకపోతే గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అఖిల పక్ష నాయకులు,యువజన సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు.





**వంతెనకు నిధులు కేటాయించి, తక్షణమే పనులు చేపట్టాలి.**

**- బెక్కం తిరుపతి (తాజా మాజీ సర్పంచ్)**

గ్రామ శివారులో గల రహదారి వంతెనకు నిధులు తక్షణమే కేటాయించి పనులు చేపట్టాలి, ప్రమాదాలు జరగకుండా చూడాలి.ఇట్టి రహదారి వెంబడి వివిధ మండలాల ప్రజలు దైవదర్శన నిమిత్తం,గోదావరి మొక్కలు తీర్చుకునేందుకు నిత్యం ప్రయాణం చేస్తుంటారు.కాబట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే విధంగా రహదారి వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని జిల్లా అధికారులను,పాలకులను కోరుతున్నాము.



## ఇందిరమ్మ లబ్దిదారుకు టోకెన్ ద్వారా ఇసుక సరఫరా

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు టోకెన్ పద్ధతి ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మైనింగ్, రెవెన్యూ, గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులతో వివిధ రకాల ప్రభుత్వ భవనాలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా విధానంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో  ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తున్న ఇసుకపై నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, హౌసింగ్ పిడి గంగాధర్, పలు విభాగాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో పల్లకి సేవ

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అశేష భక్త జన సంద్రంలో పల్లకి సేవ నిర్వహించారు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు నిర్వహించారు.ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి వచ్చిన భక్తులకు పూజా కార్యక్రమాలను అర్చనను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించగా అమ్మవారి నామస్మరణలో భక్తి పరవశంలో భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు.ట్ర స్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అమ్మవారికి నారికేళం సమర్పించారు. జిల్లా శాఖ అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి రాష్ట్ర నాయకులు పుల్లాల లక్ష్మారెడ్డి మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి మాజీ కోశాధికారి కూర్మాచలం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనాలను అందించి తీర్థప్రసాదాలను అందచేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి మహిళకూ చేరేలా చూడాలి

### - పదాధికారుల శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్**

స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి మహిళకూ చేరేలా గ్రామ సంఘం పదాధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామైక్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు తిమ్మాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదాధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో నిర్ణీత సభ్యుల కంటే తక్కువ సంఖ్య లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగులకు, 60 నుండి 65 సంవత్సరాల లోపు వృద్ధ మహిళలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని



సూచించారు. వృద్ధులను, దివ్యాంగులను కూడా సభ్యులుగా చేర్చుకునే బాధ్యత వి.ఓ లపై ఉందన్నారు. మహిళా సంఘం అంటే ఒక నమ్మకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావివ్వకూడదని సూచించారు. పదవ తరగతి పూర్తి చేయని సభ్యులు ఎవరైనా ఉంటే ఓపెన్ స్కూల్లో చేరి పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి సభ్యురాలు బుక్ కీపింగ్, అకౌంటింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సంఘాల్లోని ఖాతా పుస్తకాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని  అన్నారు. జిల్లాలో కేవలం 40 ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా వాటి సంఖ్యను 150 దాకా పెంచినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. సభ్యులు తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఏపీఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

అందరి ఆశీర్వాదంతో మంత్రి పదవి దక్కింది.

# సింగరేణి అధికారుల 'ప్రతిభ' కు పట్టం ఎప్పుడు?

### -పి.ఆర్.పి ఇవ్వడానికి ఇంత జాప్యం ఎందుకు! -అంతర్గతంగా మదన పడుతున్న 'అధికారులు'

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కోసం అహర్నిశలు శ్రమించే అధికారులు పర్ఫామెన్స్ రి లెటడ్ పే (పి.ఆర్.పి) డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. కార్మికుల వేతన ఒప్పందం ఐదు సంవత్సరాలకు ఒకసారి కాగా, అధికారుల వేతన ఒప్పందం 10 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. డీ.ఏ బేసిక్ లో 50 శాతం అదనంగా కలిపితే, మిగతా అలవెన్సులు పెరుగుతాయని ఉద్దేశంతో 2007 లో ప్రతిభ ఆధారిత జీతం (పి.ఆర్.పి) ను అమలు చేశారు. పి.ఆర్.పి యజమాన్యం, కేంద్ర ప్రభుత్వం మధ్య కోల్ ఇండియాలో ఏం.ఓ.యు చేసుకుని , దీని ఆధారంగా పి.అర్.పి. డబ్బులు చెల్లిస్తారు. కాగా ఇక్కడ మాత్రం సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ సెక్రటరీ ద్వారా ఏం.ఓ.యు చేసుకుంటున్నారు. 2007 పే రివిజన్ ఆలస్యం కావడంతో 2014 వరకు పి.అర్.పి అమలు కాలేదు. దీంతో రిటైర్డ్ అధికారుల సంఘం ద్వారా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇది కాస్త  రిటైర్డ్ అధికారులకు తీర్పు అనుకూలంగా వచ్చింది. అయినా వీరికి ఇక్కడ డబ్బులు చెల్లించలేదు. 2007%-%2014 వరకు 7 సంవత్సరాలకు గాను పీఆర్.పి అందలేదు. 2014-2021 మధ్య  అప్పటి సీఎం కేసీఆర్ పి.ఆర్.పి డబ్బులు ఇప్పించాడు. ఇక 2022%-23, 2023-24, 2024 -%25 వరకు సంబంధించిన పి.ఆర్.పి డబ్బులు, 2007-2014 మధ్య 7 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బుల కొరకు అధికారులు ఎదురుచూస్తున్నారు. 2007%-%14 మధ్య పి.ఆర్.పి చెల్లించాలని కోర్టు ఆదేశాలు రావడంతో, వీటిని చెల్లించడంలో జాప్యం మూలంగా, ప్రస్తుత పి.ఆర్.పి డబ్బులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని తెలిసింది. 15 సంవత్సరాల పి.ఆర్.పి డబ్బులు చెల్లించక పోవడం పై  అధికారులలో నైరుశ్యా%శీ%, కోపం ఉన్న యాజమాన్యం కు వ్యతిరేకంగా పోలేక లో



లోపల మధనపడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి కోసం నిరంతరం పోరాడే అధికారులకు పీ.ఆర్.పి ఒక శాపం గా మారింది. ఈ మధ్యకాలంలో సి.ఎం.ఓ.ఏ లు (ఆఫీసర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో అన్ని ఏరియాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి, జీఎం లకు వినతి పత్రాలు ఇచ్చారు. సీ అండ్ ఎండి నువ్వు నునావత్ బలరాం నాయక్ స్పందించి సమస్య పరిష్కరించాలని అధికారులు కోరుతున్నారు.

## సింగరేణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో

# భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఏసిపి

**- ముందస్తు భద్రత, రక్షణ చర్యలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి**

**- ఏసిపి మడత రమేష్**

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఉన్న భద్రత ఏర్పాట్లను బుధవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల పనితీరు, భద్రత సిబ్బంది పనితీరు, హాస్పిటల్‌ల లోని వార్డ్స్, పరిసరాలను ఏసిపి స్వయంగా సందర్శించి భద్రత చర్యలపై సంబంధిత సెక్యూరిటీ వారికి సూచనలు, సలహాలు చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో ఆసుపత్రి సిబ్బందిపై జరుగుతున్న దాడులు, ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్‌ల వంటి అంశాలపై వైద్యాధికారులు, సెక్యూరిటీ అధికారులతో చర్చించారు. ఆరోగ్య సమస్యలతో ఎంతోమంది ఆసుపత్రులకు రావడం జరుగుతుందని, అందులో మంచి




వారు ఎవరు.. చెడ్డవారు ఎవరు అనే విషయాలను తెలుసుకోవడం కష్టంగా ఉంటుందని, ఇటువంటి పరిస్థితుల్లో ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది, సెక్యూరిటీ వారు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయంలో ఎవరైనా మరణించిన సందర్భాలలో వారి బంధువులు, కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుందని, ముందస్తు భద్రత, రక్షణ లో భాగంగా ఆసుపత్రి ఎంట్రెన్స్, ఎగ్జిట్ వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్ వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్‌ల ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరు ను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, పని చేయని వాటిని వెంటనే రిపేర్ చేయించుకోవాలని చెప్పారు. హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఏదైనా ఘటనలు జరిగినప్పుడు వాటిని పరిష్కరించడం సులభతరమవుతుందని చెప్పారు.

## పాఠశాలల పరిశుభ్రతలో స్వచ్ఛ మిత్రల పాత్ర కీలకం

**- మండల విద్యాధికారి రాఘవులు**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,పారిశుద్ధ్య కార్మికులకు పాఠశాలల్లో చేపట్టవలసిన పరిశుభ్రత,పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా వైద్యులు షబీల్ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత గురించి,ఆరోగ్యకరమైన అలవాట్లు,బాలల ఆరోగ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం,పాఠశాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుంది అని,పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం అని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని,పచ్చదనంతో కళకళలాడే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.తరగతి గదులతో పాటు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు.రిసోర్స్ పర్సన్ కడకుంట్ల అభయ్ రాజ్ పాఠశాలల్లో పరిశుభ్రత యొక్క ఆవశ్యకత గురించి,పారిశుద్ధ్య నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్,ఉపాధ్యాయులు,సీసీవో వెంకటేశ్వరరావు, సీఆర్పీలు కుడుకల రవీందర్,సత్యనారాయణ,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గజ్జల ప్రశాంత్,ఉపాధ్యక్షులు గజ్జల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దావ పోచయ్య, కోశాధికారిగా మల్యాల జ్యోతి బా పూలే, కార్యవర్గ వర్గ సభ్యులుగా నలిమేటి రాములు, లింగంపల్లి శంకర్, సంకూరి ఆనందం, గజ్జెల భూమరాజు, దోమకొండ భూమరాజు, నగరపు దేవయ్య,సలహాదారులుగా గొర్రె రంజిత్ కుమార్, నలిమేటి నాగరాజు, నగరపు శోభ, మక్కపెల్లి లత, గుంటుకు నరేందర్, జుట్టు సురేష్, నియామకం అయ్యారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన పిఆర్టియు టిఎస్ జిల్లా శాఖ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ధర్మపురికి తొలిసారిగా విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిని వారు కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్కను అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి ఎమ్మెల్యే అయిన లక్ష్మణ్ కుమార్ మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేయడం ఆనందంగా ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ నాయకులు వేణుగోపాలరావ్ను,గణేష్,వంశీ,శివ ప్రసాద్,కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులను దోచుకునే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య మెట్‌పల్లి**



పాఠశాలలో ప్రారంభమవుతు న్నందున విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తూ దోచుకుం టున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని. ఎన్ ఎస్ యు ఐ పట్టణ ఉపాధ్యక్షుడు సమీర్ సర్కార్ కోరారు. పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు అక్రమమార్గంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, షూస్, పాఠశాలల్లో విక్రయిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నాయని. ఇలా విద్యను వ్యాపారం చేసే పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు అల్గోట్ సాయి కుమార్, నాయకులు వెంకీ, హేమంత్, వర్ధన్, నవీన్ పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆరోగ్య హోమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు దగ్గర గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో బుధవారం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు చిలుక ముక్కు నాగరాజు, చిలక ముక్కు విష్ణు అచార్య, ఆధ్వర్యంలో ఆరోగ్య హోమ ము నిర్వహించడం జరిగినది. హోమము చేయడం ద్వారా కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, వ్యాపార సమస్యలు, తొలగిపోగలవు, యిట్టి హోమములో గాలిపెల్లి భరత్ - వర్షిణి, కొక్కు తిరుపతి - రమ్య మరియు శ్రీలత రెండు జంటలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమము దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్



డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి వడ్లగట్ట శంకర్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రచయిత, గాయకుడు నేర్నాల కిషోర్‌లు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఈనెల 15 న జిల్లా కేంద్రంలో జరిగే పాటల పల్లకి 12 గంటల కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించాక చాలా మంది కళాకారులకు న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీఎం రేవంత్ రెడ్డి కళాకారులను ఆదుకుని ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమం కరీంనగర్ కేంద్రంగానే బలపడిందని, అందుకే ఈ నెల 15న ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు కరీంనగర్ కళా భారతిలో జరిగే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చక్రాల రఘు, సందమల్ల నరేష్, యాకన్న, జంగ అనిల్, పిట్టల రమేష్, విష్ణు, ఆరూరి రాజు, నగేష్, జంపన్న, బుర్రగడ్డ రవి, గుమ్మడి జలపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు సరికాదు

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, హుజురాబాద్**




తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆ నిర్ణయం సరికాదని తెలుపుతూ ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు నష్టపోతారని అన్నారు. 20 శాతం బస్సు పాసుల చార్జీలు పెంచడం పేదలను విద్యకు దూరం చేయడమే అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల పై భారం మోపడమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన చార్జీలు ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దొమ్మటి వేణు గోపాల్, కార్యదర్శి రాంపెల్లి రోహిత్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోషణతో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

**- అమ్మ మాట అంగన్ వాడి బాట ర్యాలీ**

**- ఐసిడి ఎస్ సూపర్ వైజర్ రేణుక**

**సూర్య గంభీరావుపేట**



అంగన్ వాడి కేంద్రాలలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. బుధవారం గంభీరావుపేట లింగన్నపేట సెక్టార్ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్ వాడి బాటలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి బుధవారం ఎగ్ బిర్యానీ పిల్లలకు,తల్లులకు పెట్టడం జరుగుతుందని అన్నారు.ప్రి స్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్ వాడి బాట ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ అడ్రియాల ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా కొడెం జనార్దన్ బుధవారం విధులలో చేరారు. ఆయన ఇక్కడ మేనేజర్‌గా పని చేస్తున్న క్రమం లో డిజిఎంగా పదోన్నతి లభించింది. ఈ క్రమంలో ఇక్కడే ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా నియమించారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.

**- నవాబుపేట రెవెన్యూ సదస్సులో 109దరఖాస్తులు. - చిగురుమామిడి తహసీల్దార్ ముద్దసాని రమేష్ వెల్లడి.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని రైతు వేదికలో తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వము తీసుకువచ్చిన భూభారతి చట్టం 2025తో చాలా కాలంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుందని చిగురుమామిడి తాసిల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 109దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. భూ సమస్యలున్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే



రాష్ట్ర ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందని, దరఖాస్తులు తీసుకున్న అనంతరం రెవెన్యూ అధికారులు విచరణ చేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. 12న రేకొండలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీతహసిల్దార్ తాడ స్వరూప రాణి, ఆర్ఐ అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్, సతీష్, విజయ, రికార్డ్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, బోయిని వంశీకృష్ణ, ఠాగూర్ దిలీప్ సింగ్, బోయిని ప్రశాంత్, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, కొక్కిసా శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## నల్లా పైప్ లైన్ లీకేజి: పట్టించుకోని అధికారులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ లో పాత వెదురుగట్ట దారిలో మంచి నీటి పైప్ లైన్ లికేజ్ అయి దాదాపు రెండు నెలలు దాటిందని ఎవరు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపించారు. ఈ సమస్యను పలు మార్లు మున్సిపాలిటీ కమిషనర్, సిబ్బందికీ తెలియజేసిన ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పైప్ లైన్ లికేజి ద్వారా ప్రతి గృహానికి నీటి సరఫరా లో అంతరాయం జరుగుతుందన్నారు. అలాగే లికేజి ద్వారా వచ్చిన వాటర్ దారిపై నిలవడం తో వచ్చివెల్లే ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరారు.

## రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత**

**సూర్య చిగురు మామిడి**



చిగురు మామిడి మండలంలోని బుధవారం సుందరగిరి గ్రామంలో రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత అన్నారు. అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా మూడవ సెంటర్లో గర్భిణీ బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లోపిల్లలకు ప్రీ స్కూల్ , మెటోరియల్, పుస్తకాలు బొమ్మలు డ్రాయింగ్ బుక్స్, పిల్లలు ఆడుకునే బొమ్మలు ఉన్నాయన్నారు, ఈకార్యక్రమాల నిర్వహించే ,విధానం గురించి అవగాహన కల్పించారు పిల్లల మేధో వికాసం చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటపాటల కథల గురించి, తల్లులకు వివరించారు రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించాలని తల్లులకు సూచించారు, అలాగే అంగన్వాడి సెంటర్లో ఎగ్ బిర్యాని కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కక్కర్ల శోభ, పెసరి రాజమణి, ఎలగందుల రాజమని, కిషోర్, పిల్లల తల్లిదండ్రులు ఆయాలు ఆశాలు ,తదితరులు పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ నుంచి బర్ల శ్రీనివాస్ బహిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నైతిక ప్రమాణాలకు విరుద్ధంగా బర్ల శ్రీనివాస్ ఒక మహిళ, మరో వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలపై ఈ నెల 07 వ తేదీన షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీసు కి స్పందించనందుకు హై కమాండ్ ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇక నుంచి బర్ల శ్రీనివాస్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనవద్దని నోటీసులో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గ్రామ కార్యదర్శులకు ఒరియాంటేషన్ నిర్వహణ

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామ పంచాయతీలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం న ఎంపీడీవో ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఎంపివో ఎంపీఓ గౌరీ రమేష్ తెలిపారు. హౌసింగ్ ఏ ఈ యశ్వంత్ పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. పంచా యతీ కార్యదర్శులతో నిర్మాణంలో ఉన్న పలు గృహాలను సందర్శించారు. వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి శారద ఇకలేరు

**- సీనియర్ పాత్రికేయుడి మాతృమూర్తి మృతి**

**సూర్య, వేములవాడ**



బహుముఖ ప్రజ్ఞాశాలి శారదమ్మ ఇకలేరు సికింద్రాబాద్ లోని గుండా ఈశ్వరయ్య పాఠశాలలో తన విద్యాభ్యాస్యాన్ని ప్రారంభించింది. వేములవాడ పట్టణంలోని ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించింది. ఆమె అలవోకగా వేలాది పద్యాలను చెప్పగలరు, శాస్త్రీయ సంగీతం లో ఆమెకు తెలియని రాగాలు, లయలు లేవు.. ఆమె గొంతు లేత మావి చిగురు తిన్న కోకిల గానంలా ఉంటుంది.. అమ్మ లేని లోటు మిత్రుడు గౌతమ్ బాబుకే కాదు మా అందరికీ లోటు..వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఇట్టేడు గౌతమ్ బాబు మాతృమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇట్టేడు శారద(85)బుధవారంమృతి చెందారు. పట్టణంలోని వైకుంఠధామంలో ఆమె అంతక్రియలను వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖుల మధ్యలో నిర్వహించారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పాత్రికేయులు, కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పుడమి పుత్ర అవార్డు అందుకున్న "సాన"

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ చెందిన ప్రముఖ రైతు సాన రామకృష్ణారెడ్డి పుడమి పుత్ర అవార్డును హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మంగళవారం అందుకున్నారు. రైతు, జంతు ప్రేమికుడు, సానా రామకృష్ణారెడ్డికి హైదరాబాద్ లోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్ లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన పుడమి పుత్ర అవార్డుకు జూరీ కమిటీ ఎంపిక చేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి ,దేవీ లక్ష్మీనరసయ్య, కట్కూరే శంకర్, కే . చంద్రశేఖర్ రెడ్డి, జబ్బార్ ఖాన్, నల్లవెల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఏసిపి మాధవి ని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నూతన ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీ హయాంలో శాంతి భద్రతల పరిరక్షణ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాడ వెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహ రాజు, తూర్పాటి రాజు, సంపత్ రావు, రాజు, బైరెడ్డి రమణ రెడ్డి, బత్తిని నరేష్, శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, కొండల్ రెడ్డి, తిప్పబత్తిని రాజు, పూర్ణచందర్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

## వదంతులు నమ్మకండి...కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో నేతాజీ డిగ్రీ కళాశాల అన్ని అనుమతులను కలిగి ఉందని కొంతమంది కావాలనే అనుమతులు లేవని దుష్ప్రచారాలు చేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, చైర్మన్ జూపల్లి పృధ్వీదర్ రావులు అన్నారు. మా కళాశాలపై కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్నారని దీనిని ఎవరు నమ్మవద్దని అన్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ,హైదరాబాద్, శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ నుండి మా డిగ్రీ కళాశాలకు కావలసిన పూర్తి అనుమతులు ఉన్నాయని వారు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని కోరుచున్నాము. నేతాజీ డిగ్రీ కళాశాలలో కార్పొరేట్ స్థాయిలో ఉన్నతమైన విద్యను అందిస్తున్నామని కావున విద్యార్థులు, తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## సీఎం సహాయానిధి చెక్కు పంపిణి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ఊరడి గంగజల కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైనా 23 వేల 500 రూపాయల చెక్కును కాంగ్రెస్ నాయకులు బాధితురాలుకు బుధవారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బాదనేని బాలరాజ్, బూత్ అధ్యక్షులు ఔరం సురేష్, శేఖర్ పరశురాములు శ్రీనివాస్, మల్లయ్య, శేఖర్,వేణు, శేఖర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

**- అంగన్వాడి కేంద్రాల ద్వారానే పిల్లల సమగ్ర అభివృద్ధి**

**- ప్రైవేట్ స్కూల్లు వద్దు అంగన్వాడి కేంద్రాలే ముద్దు**

**- మల్యాల ప్రాజెక్టు అధికారి సిడిపిఓ. వీరలక్ష్మి**

**సూర్య కొడిమ్యాల**

బుధవారం రోజున నల్లగొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు అధికారి వీర లక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి , అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఅమ్మ మాట – అంగన్వాడి బాటలి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాజెక్టు అధికారి వీరలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు అనంతరం భోజన మెనూ లో భాగంగా ఎగ్ బిర్యానీ పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కోలపురం సంఘశీల, నాగేంద్ర గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పంజాబ్ నేషనల్ బ్యాంకు తో కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందం

**-ఒక చారిత్రక ఘట్టం -తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు అతి పెద్ద శాలరీ అకౌంట్ ప్యాకేజీ అమలు**
**-నేటి నుంచి అమలులోకి రానున్న ప్రమాద బీమా పథకం - సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్**
**-పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ అశోక్ చంద్ర**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా.. సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు తో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని



అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందని, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ శ్రీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నామని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఇంకా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.డి.ఎం.సుభాని, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్వ్యవస్థీకరణ తీరును పరిశీలించిన పురపాలక ప్రాంతీయ సంచాలకులు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నగర పాలక సంస్థ లో వార్డుల విభజనకు కసరత్తు మొదలైన విషయం తెలిసిందే. గతంలో ఉన్న 50 డివిజన్ లను, అరవై డివిజన్లు గా విభజించిన నేపథ్యంలో వార్డుల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తీరును బుధవారం పురపాలక ప్రాంతీయ సంచాలకులు ( వరంగల్ ) షాహిద్ మసూద్ పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ వార్డుల విభజన ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న ఆయన ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించి అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణశ్రీ తో భేటీ అయ్యారు. వార్డుల విభజనకు సంబందించి ప్రజల నుండి వస్తున్న సలహాలు, సూచనలు, అక్షేపణల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, పట్టణ ప్రణాళికా విభాగం, రెవెన్యూ విభాగం అధికారులతో సమావేశమై వార్డుల విభజన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. పట్టణ ప్రణాళికా విభాగం రూపొందించిన డివిజన్ మ్యాపులను



పరిశీలించారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపడుతున్న కార్యకలాపాలను ఆయన సమీక్షించారు. మూడవ డివిజన్ లో వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, పట్టణ ప్రణాళికాధికారి నవీన్, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు, ఖాజా, సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులతో పాటు త్రాగు నీటి స్వచ్ఛత గుర్తించడానికి బుధవారం వివిధ చోట్ల క్లోరిన్ పరీక్షలు నిర్వహి%శి%చారు. ఎన్టీపీసీ న్యూపోరట్ పల్లి నుండి ర్యాలీ గా బయలు దేరి మేడిపల్లి సెంటర్ వరకు వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, స్వశక్తి మహిళలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియతో పాటు కుక్కల నుండి రక్షణ పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై కరపత్రాలతో ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం మానవ హారం గా ఏర్పడి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గౌతమి నగర్ వారాంతపు సంతలో డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో వీధి వ్యాపారుల సంక్షేమం గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మెప్మా సిబ్బంది వివరించారు. పిఎం స్వనిధి పథకం ద్వారా సబ్సిడీ రుణం పొంది వ్యాపారం మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఊర్మిళ, శ్వేత, ప్రియ దర్శిని, సానిటరీ జవాన్ సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేర్చాలి

**- మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేర్చాలని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం నిర్వహించారు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో అనేక లక్ష్యాలు, ఆర్టికల్ 370, కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం, ఆపరేషన్ సిందూర్, కరోనా వంటి క్లిష్ట సందర్భాలలో సైతం మోదీ గారి పటిష్టమైన నాయకత్వంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థ, దేశ భద్రత వ్యవస్థ, దేశ అభివృద్ధి, సంక్షేమం అన్ని రంగాలను అద్భుతంగా కొనసాగిస్తూ బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుందని అన్నారు. దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూత్ స్థాయి వరకు ప్రధానమంత్రి మోదీ కార్యక్రమాలను, పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట్ల రాజు,



ముఖ్య కార్యకర్తలు, సీనియర్ నాయకులు కొత్త కమలాకర్, ఐరుగురాళ్ల సంపత్, మునుగోటి రాజేష్, నాంసాని మహేష్, కందుల మహేష్, మద్దూరి సాగర్, బెల్లంకొండ ప్రసాద్, చిదురాల శివ, గసిరెడ్డి నాగరాజు, ముక్కెర మణికంఠ, కలికోట రమణాచారి, కొండపలకల సాయిరాం, మైదం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష**

**సూర్య, జూలపల్లి**



నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తన, పురుగుమందుల దుకాణాలను పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, అనుమతి పత్రాలు, రసీదు బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాదారులు నకిలీ విత్తనాలు,పురుగుల మందులు అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు లైసెన్సులు పొందిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేయాలని కొనుగోలు చేశాక తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో నిషేధిత పురుగుమందులు,విడి విత్తనాలు,నకిలీ విత్తనాలు ఉన్నట్లు కానీ అమ్మినట్లు కానీ తెలిస్తే వ్యవసాయ అధికారులకు కానీ, పోలీస్ అధికారులకు కానీ తెలియజేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో పోలీస్ కానిస్టేబుల్లు మనోహర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించిన మండల బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, ధర్మారం**



రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవిత చరిత్రపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు నూతిమల్లయ్య రచించిన 'ఒక ప్రస్థానం'పుస్తకాన్ని బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బుధవారం నాడు మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజుల శ్రీధర్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు, ఈ కార్యక్రమంలో నంది మేడారం ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మాజీ సర్పంచ్ పూసుకురి జితేందర్ రావు ఏఎంసి మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి పూసుకూరి రామారావు కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీ మాజీ ఎంపీటీసీలు కాంపల్లి చంద్రశేఖర్ మిట్ట తిరుపతి దాడి సాదయ్య మోత కనకయ్య మాజీ సర్పంచ్ కారుపకల రాజయ్య కాంపల్లి చంద్రశేఖర్ ఎగ్గల స్వామి.పాకాల రాజయ్య పెంచల రాజేశం.మాజీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్.ఉపాధ్యక్షులు నాడెం శ్రీనివాస్.ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత,గాజుల రాజు, దేవి నలిని కాంత్,మంద శ్రీనివాస్, సాన రాజేందర్,ఆవుల శ్రీనివాస్ ఆవుల వేణు,శ్రీనివాస్,నాయక్,దేవి రాజారాం,ఎండి అజాం, సందనేని కొమురయ్య,కల్లపల్లి లింగయ్య,మహిళా నాయకురాలు కాంపల్లి అపర్ణ, గురుజేటి కనక లక్ష్మి,మర్రి మమత,మార్గ సంధ్యా, దేవి రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జిల్లా గోల్ సెట్టింగ్

**సూర్య, ముత్తారం**

ఉపాధ్యాయులకు జిల్లా గోల్ సెట్టింగ్ గురించి వివరించారు. ముత్తారం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి జిల్లా గోల్ సెట్టింగ్ గురించి వివరించడం జరిగింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ఎఫ్ ఎల్ ఎన్ సామర్థ్యలను సాధించడానికి అనుగుణంగా రూపొందించబడిన పీరియడ్ ప్లాన్ పుస్తకాలను ఉపాధ్యాయులు తమ తరగతి బోధనలో ఉపయోగించి మండలంలోని అన్ని పాఠశాలల అభ్యాసన కేంద్రంగా చేయాలనీ ఎం ఈ ఓ హరి ప్రసాద్ కోరారు. అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులను ఉద్దేశించి మండల విద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. మండలం లోని అన్ని పారిశుధ్య నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలని శుభ్రంగా ఉంచాలని, పిల్లలకు విద్యాభ్యాసంకు హాల్లాదా కారణమైన వాతావరణాన్ని ఎల్లపుడు ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ముత్తారం మండలంలోని ప్రధానోపాధ్యాయులు పద్మా దేవి, లక్ష్మి రాజం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేసరి సంతోష్, ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ రావు, రిసోర్స్ పర్సన్స్ మల్లేశం, సతీష్, ఉపాధ్యాయులు, సీ ఆర్ పీ లు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, పారిశుధ్య నిర్వాహకులు పాల్గొన్నారు.



# అత్యున్నత ఫలితాల కోసం మొదటి నుండి ప్రణాళిక

## - ఎం ఈ వో నరేంద్ర చారి

**సూర్య ఎలిగేడు**



ప్రభుత్వ పాఠశాల ల్లో మొదటి రోజు నుండి అత్యున్నత ఫలితాల కోసం నిరంతరం ఉపాధ్యాయులు శ్రమించాలని ఎం ఈ వో అనసూరి నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం గంగ్ర దేవేందర్ రావు లు అన్నారు. బుధవారం మండలం కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అత్యున్నత ఫలితాల కోసం మొదటి రోజు నుండే ప్రణాళిక, పాఠశాల లో పరిశుభ్రత -శానిటేషన్ వర్కర్స్ బాధ్యతల పై వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు వేరు వేరుగా మాట్లాడారు. మొదటి రోజు నుండి విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ లెటరసి అండ్ న్యూమరసి ఉండే విధంగా గోల్స్ సెట్టింగ్ చేయడం జరిగిందన్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు డిస్ట్రిక్ లెవెల్ లో నిర్ణయించిన గోల్స్ సెట్టింగ్ ఏ విధంగా అచీవ్ కావాలి, దానికి అనుసరించే అటువంటి ప్రణాళికలు పద్ధతులు నిర్ణయించుకొని సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరం లో విద్యార్థిని విద్యార్థులు సాధించిన ఫలితాలను విశ్లేషిస్తూ అత్యున్నతమైన విద్యాబోధన విద్యార్థులకు అందించడం మన కర్తవ్యం భావించాలన్నారు. అలాగే ఆయా పాఠశాలలో లో పనిచేస్తున్న సానిటేషన్ వర్కర్స్ పరిసరాలు, టాయిలెట్లు హ్యాండ్స్ వాష్, క్లాస్ రూమ్ లో కిచెన్ రూమ్ మొదలైనవి పరిశు భ్రంగా ఉంచాలన్నారు. దానికి సంబంధించిన లిక్విడ్స్ ఏ విధంగా వాడాలి, ఎంత మోతాదు ఎంత వాడాలనే విషయం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పలు పాఠశాల ల హెచ్ ఎం లు, తదితర ఉపాధ్యాయులు, సి ఆర్ పి లక్ష్మి నారాయణ, శ్వేత, ఎం ఐ ఎస్ శిరీష, సి సి వో కళావతి, రిసోర్స్ పర్సన్స్ మల్లేశం, వివిధ పాఠశాల ల శానిటరీ వర్క్స్, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని దుర్గామాతకు ప్రత్యేక పూజలు

## - యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్

**సూర్య,లింగంపేట్**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మంత్రి పదవి కేటాయించాలని బుధవారం లింగంపేట్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఏడుపాయల దుర్గ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎమ్మెల్యే మదన్మోహన్ కు మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నిజామాబాద్ లోని అన్ని మండలాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మనసు మార్చి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుకు మంత్రి పదవి వచ్చే విధంగా చూడాలని దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు కమ్మరి రవీందర్ సారి, బుర్ర జనార్దన్ గౌడ్, ప్రశాంత్, మండల మైనార్టీ కార్యదర్శి మదర్ పాషా కల్చర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లిటిల్ పెబ్బేల్ స్కూల్ ప్రభుత్వ అనుమతి లేదు

## - మండల విద్యాధికారి కొమురయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని లిటిల్ పెబ్బేల్ స్కూల్ కు ప్రభుత్వం అనుమతి లేదని మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య తెలిపారు. కావున కల్వచెర్ల, సెంటినరీ కాలనీ ప్రజలు ఆ పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేయకూడదు. ప్రభుత్వం అనుమతి లేకుండా నడుపుతున్న ఆ పాఠశాలలో విద్యార్థులను జాయిన్ చేసుకున్నట్లయితే పాఠశాల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాధికారి కొమురయ్య తెలిపారు. మండలములోని ఏ పాఠశాల అయిన నిబంధనలు ప్రకారం నడవాలి. ప్రైవేట్ పబ్లిషర్స్ బుక్స్ ఏ పాఠశాలలో అమ్మ కూడదు. రాష్ట్ర ప్రభుత్వం చే ముద్రితమైన పుస్తకాలు వాడాలి.

# అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు కనగర్తి అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ-స్కూల్ పిల్లలకు పాఠశాల ప్రారంభానికి ముందు అవగాహన కల్పించడం, తల్లులకు గర్భవతులకు బాలింతలకు అంగన్వాడి సేవల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా పాఠాలు, రోజువారీ పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ సిలబస్ గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కనకమ్మ, గజలక్ష్మి, ప్రైమరీ టీచర్లు, అంగన్వాడి టీచర్లు మధుర, శోభ నర్మద, పద్మ, అరుణ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

## - మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

**సూర్య జూలపల్లి**

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామం ప్రకృతి వ్యవసాయ పథకం గ్రామంగా ఎంపిక అయ్యిందని ప్రకృతి వ్యవసాయ మీద ఆసక్తి ఉన్న రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లోని మట్టి నమూనాలను తీసుకొని తేలుకుంట రైతు వేదికలో అందజేసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనాలు లేకుండా పండించిన పంటలను వినియో గించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం పూర్తిగా తగ్గించాలని సూచించారు. రైతులు పండించే పంటల్లో ఎలాంటి హానికరమైన రసాయనాలూ వాడకూడదని, వీటితో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. భావితరాలకు మంచి నేల, ఆరోగ్యం ఇవ్వాలన్నారు. భూమి, గాలి, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కిరణ్మయి, పెద్దాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై ఎంపీడీవోకు వినతిపత్రం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారానికి కోనరావుపేట ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ట్రెజరీలో పెండింగ్ చెక్కులు తక్షణమే క్లియర్ చేయాలని, పంచాయతీ ల నిర్వహణకు ప్రతి నెల నిధులు విడుదల చేయాలని కోరారు. ఆన్లైన్ హాజరు పై షోకాజ్ మెమోలు రద్దు చేయాలన్నారు. %ూూూ%ను రద్దు చేసి %జీూూ%గా మార్పు చేయాలని అన్నారు. జూనియర్ కార్యదర్శులకు ప్రొబేషన్ ప్రకటించాలన్నారు. సాధారణ నిధులకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు ఏర్పాటు చేయాలి. తరచూ అధికార కార్యాలయాలకు వెళ్లే పరిస్థితి ఉండటంతో ట్రావెలింగ్ అలవెన్సు మంజూరు చేయాలి. ఉపాధి హామీ సామాజిక తనిఖీ బాధ్యతల నుంచి మినహాయింపు ఇవ్వాలి. ప్రమోషన్లు, బదిలీలు, సీనియార్టీ జాబితాలు తక్షణమే పూర్తి చేయాలి. %జూ=% యాప్ వల్ల భద్రతా సమస్యలు ఉన్నందున హాజరు పద్ధతిని మార్చాలి. కార్యదర్శులు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేశామని, భవిష్యత్తులోనూ అదే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఎంపీడీవోను కోరారు.

### ఏసిపి మాధవి ని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ నూతన ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీ హయాంలో శాంతి భద్రతల పరిరక్షణ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాడ వెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహ రాజు, తూర్పాటి రాజు, సంపత్ రావు, రాజు, బైరెడ్డి రమణ రెడ్డి, బత్తిని నరేష్, శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, కొండల్ రెడ్డి, తిప్పబత్తిని రాజు, పూర్ణచందర్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

### వదంతులు నమ్మకండి...కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలో నేతాజీ డిగ్రీ కళాశాల అన్ని అనుమతులను కలిగి ఉందని కొంతమంది కావాలనే అనుమతులు లేవని దుష్ప్రచారాలు చేస్తున్నారని కళాశాల ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్, చైర్మన్ జూపల్లి పృథ్వీదర్ రావులు అన్నారు. మా కళాశాలపై కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్నారని దీనిని ఎవరు నమ్మవద్దని అన్నారు.

# అమ్మ మాట- అంగనవాడి బాట.

**సూర్య -బాన్సువాడ రూరల్**



అమ్మ మాట- అంగన్వాడి బాటకార్యక్రమంలో భాగంగా బుధవారం బాన్సువాడ సంగమేశ్వరకాలనిఅంగన్వాడి కేంద్రంలో ర్యాలీనిర్వహించారు. నూతనంగా నమోదైన పిల్లలను కేంద్రమునకు ఆహ్వానించారు. సెల్ఫ్ విత్ అంగన్వాడి సెంటర్ పేరుతో సెల్ఫీ కార్నర్ నిర్వహించారు. ప్రీస్కూల్ పిల్లలకు, గర్భిణీ, బాలింతలకు గుడ్ల బిర్యానీ అందించారు. ప్రైవేటు స్కూల్లుధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఆట సామాగ్రిని బోధన పరికరాలను, ప్రీస్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఒడి గంట పెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగనవాడి సిడిపో సౌభాగ్య, సూపర్వైజర్ శిరీష, అంగన్వాడి కార్యకర్తలు మహాదేవిపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు లింగం పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు. మండలంలోని కొండాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ బుర్ర సందీప్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బట్టు సాయిలు, గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షుడు కమ్మరి రవీందర్, కంచుమల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎగ్గడి సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బట్టు సంతోష్, దయ్యాల గంగారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీలో చేరారన్నారు. వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి మదన్మోహన్ రావు ఎమ్మెల్యే అయిన 18 నెలల్లో 3500 ఇందిరమ్మ ఇల్లు,50 కోట్ల నిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కోసం ప్రతి గ్రామంలో బోర్ల తవ్వకం, లింగంపేట్ మండలాన్ని భూభారత్ చట్టం పైలట్ ప్రాజెక్టును తీసుకువచ్చి రైతుల భూ సమస్యలు పరిష్కరించడం లాంటి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఏకరూప దుస్తులు పాఠశాలకు అందజేత

**సూర్య రెంజల్**



మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఏకరూప దుస్తులను అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కట్ట ఆంజనేయులు తెలిపారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాఠశాలలో విద్యార్థులకు చేర్పిస్తూ, మంచి విద్యా బోధనను చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ముఖ్యంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలా, దూపల్లి, కూనేపల్లి ప్రధానోపాధ్యాయులు ఈ శంకర్, అనురాధ, వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల బిజెపి నూతన కార్యవర్గ ఎన్నిక

**సూర్య రెంజల్**




భారతీయ జనతా పార్టీ రెంజల్ మండల బిజెపి నూతన కార్యవర్గ ఎన్నికను చేసినట్లు బిజెపి మండల ఇంచార్జ్ రచ్చ సుదర్శన్ తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో నూతన మండల కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల వైస్ ప్రెసిడెంట్ దూపాల సంయుక్త, చించుల ప్రసాద్, దేవుళ్ళ యోగేష్, లోలపు ఒడ్డన్న, జనరల్ సెక్రటరీగా ఇర్ల రాజు, గాండ్ల ప్రసాద్, సెక్రటరీగా జిల్లా రుక్మిణి, పార్థ రమేష్, రఘుపతి లక్ష్మణ్, మమ్మాయి శివ, కోశాధికారిగా బందారు రవి, బీజేవైఎం మండల అధ్యక్షుడుగా అజయ్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మేక విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు గోపికృష్ణ, బూతు అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.